• ఇదీ వరుస...

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

64 వేల పైకి పసిడి

రూ.450 పెరిగిన తులం ధర

వెండి రూ.79,100

› 14



శుక్రవారం FRIDAY 29.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 184 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

శుక్రవారం, సూర్యోదయం: 6-45, సూర్యాస్తమయం: 5-51. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: విదియ ఉదయం 7-59 వరకు, తదుపరి తదియ. నక్షత్రం: పుష్యమి రాత్రి 3-10 వరకు. వర్జ్యం: ఉదయం 9-47 నుంచి ఉదయం 11-31 వరకు. రాహుకాలం: ఉదయం 10-54 నుంచి ఉదయం 12-17 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-58 నుంచి ఉదయం 9-42 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-39 నుంచి పగలు 1-24 వరకు. అమృతకాలం: రాత్రి 8-12 నుంచి రాత్రి 9-56 వరకు. పూర్వాషాఢ కార్తె.



అభయహస్తం దరఖాస్తుల నేపథ్యంలో ఆధార్ అప్‌డేషన్ కోసం భైంసాలోని మీసేవ కేంద్రం వద్ద చెప్పులు క్యూగా పెట్టిన జనం



గురువారం వరంగల్ 5వ డివిజన్ కొత్తూరు జెండా ప్రాంతంలో ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం దరఖాస్తు పత్రాల కోసం పోటీపడుతున్న ప్రజలు

## రేషన్ కార్డుంటేనే రైతు భరోసా?

- ఏడున్నర ఎకరాల వరకే పెట్టుబడి సాయం?
- 'ప్రజాపాలన'లో రైతుభరోసా దరఖాస్తులు › 2
- రేషన్‌కార్డు ఉన్నవాళ్లకే దరఖాస్తుకు అవకాశం


## ఇందిరమ్మ ఇల్లు ఎవరికిస్తరు?

- జాగలు ఉన్నవారే 15.50 లక్షల మంది › 3
- దరఖాస్తులు వచ్చాకే స్పష్టత వచ్చే అవకాశం
- ఇంకా సిద్ధంకాని ప్రభుత్వ మార్గదర్శకాలు



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్‌లో మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌తో మాట్లాడుతున్న దళిత రైతు నర్సయ్య

# సందడి.. సందేహం



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్రజల నుంచి అభయహస్తం దరఖాస్తును తీసుకుంటున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- ప్రజాపాలనకు పోటెత్తిన జనం.. పలుచోట్ల తోపులాట
- మొదటిరోజే 7.46 లక్షల అభయహస్తం దరఖాస్తుల రాక
- దరఖాస్తుల కొరత.. బ్లాక్‌లో రూ.100 వరకూ విక్రయం
- ఏ పథకానికి ఎవరు అర్హులన్నదానిపై ప్రజలనుంచి ప్రశ్నలు
- సమాధానాలు చెప్పలేక చేతులెత్తేసిన ప్రభుత్వ సిబ్బంది

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. మంత్రు లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఎక్కడికక్కడ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారుల బృందాలు గ్రామాలు, పట్టణ ప్రాంతాలకు వెళ్లి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాయి. మొదటిరోజు 7,46, 414 దరఖాస్తులు స్వీకరించినట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి 2,88,711 దరఖాస్తులు వచ్చాయని, పట్టణ ప్రాంతాల్లో 4,57,703 మంది దరఖాస్తు › 3వ పేజీలో

## బ్యాంక్ అకౌంటే అడగకపాయె!

- దరఖాస్తులో లేని ఖాతా నంబర్ ఆప్షన్
- గృహలక్ష్మి, రైతుభరోసా వంటివి అమలెట్ల?
- ప్రజల నుంచి అధికారులకు పలు ప్రశ్నలు

ఆరు గ్యారెంటీలకు ఒకే దరఖాస్తు!.. కానీ, ఆ ఒక్క దరఖాస్తుపై అరవై సందేహాలు!! ప్రజాపాలన కార్యక్రమంలో ఇస్తున్న దరఖాస్తులకు సంబంధించి ప్రజల్లో అనేక సందేహాలున్నా.. ప్రభుత్వం వైపు నుంచి వాటిపై స్పష్టత, తగిన సమాధానం రావడం లేదు. › 3

# రైతుబంధు ఇస్తే నాట్లేసేటోణ్ని!

- కేసీఆర్ ఉన్నన్నిరోజులు టైముకు సాయం అందుతుండె
- ఇప్పడు రైతుబంధు వేస్తరో, వేయరో తెలుస్తలేదు..
- గంగాధర మండల రైతు లింగాల నర్సయ్య ఆవేదన

*గంగాధర, డిసెంబర్ 28:* 'కేసీఆర్ సారు ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు పంట పెట్టుబడికి టైమ్ చొప్పున రైతు బంధు పడుతుండె. రంది లేకుంట పంటలు సాగు చేసుకునేటోన్ని. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక రైతుబంధు వేస్తరో.. వేయరో తెలుస్తలేదు. రైతు బంధు వస్తేనే వరినాటు వేస్తా సారు' అంటూ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మంగపేటకు చెందిన దళిత రైతు లింగాల నర్సయ్య ఆవేదన వెలిబుచ్చారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ఓ శుభకార్యానికి వెళ్తున్న క్రమంలో మధురానగర్ సమీపంలో మాజీ ఎంపీ వినోద్ తన వాహనాన్ని ఆపారు. వినోద్‌ను చూసిన దళిత రైతు నర్సయ్య దగ్గరికి వచ్చి తన వ్యవసాయ › 2వ పేజీలో



## 'కెప్టెన్' కన్నుమూత

డీఎండీకే అధినేత, నటుడు విజయకాంత్ మృతి

అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస › 7

తమిళనాడు రాజకీయాల్లో చెరగని ముద్ర




## బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ నేతల దాడి

తీవ్ర గాయాలు.. ప్రభుత్వ దవాఖానలో చికిత్స

కాంగ్రెస్ దుర్మార్గంపై ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ధ్వజం › 2

## మాజీ నేవీ అధికారుల మరణశిక్ష రద్దు

జైలుశిక్షగా మార్చిన ఖతార్ అప్పిలేట్ కోర్టు › 7




## మోదీ మందుకు కాలం చెల్లింది

ఆ మందు ఇక దేశంలో పనిచేయదు

ఆయన 'చప్పన్ ఇంచ్ ఛాతీ' ఉత్తదే!

డబుల్ ఇంజిన్ అంటే అదానీ- ప్రధాని

త్వరలో ప్రధాని మోదీ ఇంజిన్ కూడా పనిచేయడం మానేస్తుంది

నాగ్‌పూర్ కాంగ్రెస్ ఆవిర్భావ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ): ప్రతి ఔషధానికి కాలపరిమితి ఉన్నట్టే ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఉన్న ఎక్స్‌పైరీ డేట్ ముగిసిందని, దేశంలో ఇకపై ఆ మందు పనిచేయదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం నాగ్‌పూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ 139వ ఆవిర్భావ సభలో రేవంత్ మాట్లాడారు. మోదీ ఎప్పుడూ 'చప్పన్ ఇంచ్ ఛాతీ' అని గొప్పలు చెప్పుకుంటారని కానీ, లోక్‌సభలో ఓ సామాన్యుడు ప్రవేశించి హంగామా చేస్తుంటే ఏమీ చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అదానీ, ప్రధాని తప్ప మరేం కాదని ఆరోపించారు. లోక్‌సభలో రాహుల్‌గాంధీ ఒక్కసారి ప్రశ్నించగానే అదానీ ఇంజిన్ ఆగిపోయిందని, రాహుల్‌గాంధీ చేపట్టే భారత్ న్యాయ్ యాత్రతో ప్రధాని ఇంజిన్ కూడా పనిచేయడం మానేస్తుందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## ఈటల, కొండా కాంగ్రెస్‌లోకి?

సీఎం సన్నిహితుడి వ్యాఖ్యలతో తెరపైకి ఇద్దరి పార్టీ మార్పు

కరీంనగర్ నుంచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా రాజేందర్?

బీజేపీలో విభేదాలే కారణం!

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ): బీజేపీ సీనియర్ నేతలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైనట్టు ప్రచారం జరుగుతున్నది. 'త్వరలో కాంగ్రెస్‌లోకి బీజేపీ సీఎం అభ్యర్థి' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్నిహితుడిగా పేరున్న సామ రామ్మోహన్‌రెడ్డి ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ సీఎం అభ్యర్థులుగా ఈటల › 10వ పేజీలో

## ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

**మార్చి 19 వరకు రోజువిడిచి రోజు ఫస్టియర్, సెకండియర్ పరీక్షలు**

**ఇంటర్ బోర్డు షెడ్యూల్ విడుదల**

**ఫిబ్రవరి 1-15 మధ్య ప్రాక్టికల్స్**

**తొలిసారి ఫస్టియర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్స్**



హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ వార్షిక పరీక్షలను వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు నిర్వహించనున్నట్టు ఇంటర్ బోర్డు తెలిపింది. ఈ మేరకు పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు కార్యదర్శి శృతి ఓజా గురువారం విడుదల చేశారు. ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఫస్టియర్, ఫిబ్రవరి 29 నుంచి ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఇక ఫస్టియర్ పరీక్షలు 2024 మార్చి 18, సెకండియర్ పరీక్షలు › 8వ పేజీలో



## అమ్మానాన్న.. అరణ్యరోదన!

ఒక్క హైదరాబాద్‌లోనే 460కి పైగా వృద్ధాశ్రమాలు

పండుటాకులను వృద్ధాశ్రమాల్లో వదిలేస్తున్న బిడ్డలు

కుటుంబ బంధాలపై సిలబస్.. బాల్యం నుంచే నేర్పాలి

ప్రభుత్వాలకు నిపుణుల సలహాలు

చిన్నప్పుడు అమ్మే ఆలన.. ముసలిదైతే ముతక..

చిన్నప్పుడు నాన్నే భరోసా.. వయసైపోతే భారం..

**ఎంత ఘోరమిది?** వృద్ధులైతే అమ్మానాన్ననే వద్దనే దారుణం.. కండ్లు మూయకముందే కాటికి పంపే కాఠిన్యం..

**ఏమి లోకమిది?** నడక నేర్పిన నాన్నను నట్టింట్లో ఛీకొట్టిన పాపం.. గోరు ముద్ద తినిపించిన అమ్మను గెంటేసిన లోకం..

**దారి ఎటువైపు?** వృద్ధాశ్రమాలవైపు పండుటాకుల అడుగులు! భవబంధాలను తెంచుకోలేక ఆగని కన్నీళ్లు!! › 10

